నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శుక్రవారం 6 అక్టోబర్ 2023 FRIDAY, OCTOBER 6, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES

- వైద్య రంగానికి సర్కారు పెద్దపీట
- పేదల ఆత్మగౌరవానికి ప్రతీక డబుల్ ఇండ్లు
- ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మొద్దు
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



అలంపూర్ చౌరస్తాలో 100 పడకల దవాఖాన ప్రారంభించిన అనంతరం వైద్యులు, సిబ్బందితో మంత్రి నిరంజన్‌రెడ్డి, నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి పట్టం కట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు. గురువారం అలంపూర్‌లో వంద పడకల దవాఖాన, అయిజలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పెబ్బేరు, గుమ్మడంలో 262 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల ఆత్మగౌరవ ప్రతీకగా డబుల్ ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాయమాటలు చెప్పేందుకు ప్రతిపక్షాల నేతలు వస్తున్నారని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

– పెబ్బేరు/ఉండవెల్లి/అయిజ, అక్టోబర్ 5

8

## బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలి



# విద్యార్థులకు టిఫిన్స్

### నేటి నుంచి సీఎం అల్పాహార పథకం

విద్యార్థులకు పొద్దుగాల పూట పస్తులకు ఇక కాలం చెల్లనున్నది. సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంలో అమలుకానున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకంతో పాఠశాలల్లోని విద్యార్థులకు నిత్యం ఉదయం అల్పాహారం అందనున్నది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల చేతుల మీదుగా లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ పథకంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దాదాపు 3 లక్షల మంది విద్యార్థులకు కడుపు నిండనున్నది. మహబూబ్‌నగర్‌లో 721 బడుల్లో.. 67,529 మంది, నాగర్‌కర్నూల్‌లోని 732 బడుల్లో 75,922 మందికి, నారాయణపేటలో 496 పాఠశాలల్లో 64,414 మందికి, వనపర్తిలో 423 స్కూళ్లకుగానూ 45,283 మందికి, జోగుళాంబ గద్వాల జిల్లాలోని 461 స్కూళ్లల్లో చదివే 67,529 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నది. ఇప్పటికే సక్సెస్‌ఫుల్‌గా మధ్యాహ్న భోజనం కొనసాగుతున్నది. పొద్దుపొద్దుగాలనే విద్యార్థుల పస్తులు తీరనుండడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ)/గద్వాల, అక్టోబర్ 5

- ప్రభుత్వ పాఠశాలల్లో అమలుకు చర్యలు
- పొద్దుగాల విద్యార్థుల పస్తులకు చెల్లు
- పెరగనున్న హాజరు, ఉత్తీర్ణత శాతం
- ఇప్పటికే సక్సెస్‌ఫుల్‌గా మధ్యాహ్న భోజనం
- పేదల కోసం సీఎం కేసీఆర్ వినూత్న పథకం
- ఎమ్మెల్యేలచే ఒక్కో పాఠశాలలో ప్రారంభం
- తల్లిదండ్రుల హర్షం

సెంటర్ స్ప్రెడ్‌లో..



- ఐదేండ్లలో రూ.2,500 కోట్లతో అభివృద్ధి
- ఏడు చోట్ల సస్పెన్షన్ బ్రిడ్జిల నిర్మాణం
- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో కొత్తపుంతలు
- క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

5



పాలమూరులో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## పర్యాటక హబ్‌గా పాలమూరు

బతుకమ్మ చీరలు తీరొక్క రంగుల్లో ఆకట్టుకుంటున్నాయి. బతుకమ్మ పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఊరూరా.. చీరల సంబురం మొదలైంది. 25 రంగులు.. 600 డిజైన్లలో ఆడపడుచులకు సర్కారు సారెగా అందిస్తున్నది. ఉమ్మడి జిల్లాలో 9.66 లక్షల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. గోదాంల నుంచి గ్రామాలు.. పట్టణాలకు చేరాయి. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందజేశారు. చీరలు అందుకున్న మహిళలు వాటిని చూసి మురిసిపోతున్నారు.

– వనపర్తి, అక్టోబర్ 5

# ఎన్నెన్నో వర్ణాలు..

25 రంగులు.. 600 డిజైన్లు..



సెంటర్ స్ప్రెడ్‌లో..

- ఆడపడుచులకు సర్కారు సారె
- ఊరూవాడా.. ఉత్సాహంగా..
- మొదలైన బతుకమ్మ చీరల అందజేత
- ఉమ్మడి జిల్లాలో పంపిణీకి సిద్ధంగా 9.66 లక్షలు..

## నీటి పంపకాలు ఖరారు

- టీబీ బోర్డు సమావేశంలో నిర్ణయం
- మూడు రాష్ట్రాలకు 105 టీఎంసీలు
- ఆర్డీఎస్‌కు 3.224, కేసీ కెనాల్‌కు 4.096 టీఎంసీల నీటి కేటాయింపు

IV